సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 02 | సంచిక : 05 | ఆదివారం | 06.04.2025



2 లో

## జగ్జీవన్ రామ్ ఆశయాలు కొనసాగించాలి

- అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

మానవతావాది, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగజ్జివన్ రామ్ ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించే విధంగా లక్ష్యంతో ముందుకుపోవాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని రహదారులు భవనాల అతిథి గృహం వద్ద జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బాబూ జగజ్జివన్ రామ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.



General News



# జగ్జీవన్ రామ్ ఆశయాలు కొనసాగించాలి

- జనగామ అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్
- ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**జనగామ, మనచౌరాస్తా :** మానవతావాది, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించే విధంగా లక్ష్యంతో ముందుకుపోవాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని రహదారులు భవనాల అతిథి గృహం వద్ద జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు పార్నంది వెంకటస్వామి అధ్యక్షతన డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అదనపు కలెక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మహనీయుల విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ నితిన్ చేతన్, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ వ్యక్తిగా రూపుదిద్దుకున్న బాబూ జగ్జీవన్ రామ్ మహోన్నత వ్యవస్థను రూపకల్పన చేయడంతోనే అట్టడుగున ఉన్న బడుగు బలహీన వర్గాలు రిజర్వేషన్లు తోనే ఎదుగుతూ వారి ఆశయాలను పుణికి పుచ్చుకొని ముందడుగు వేయడం జరుగుతున్నదని, మరింత ప్రోత్సాహం ఇవ్వవలసిన అవసరముందని అన్నారు. దళితుడిగా జన్మించి కృషి, పట్టుదలతో, ఉన్నత ఆశయాలతో, ఉన్నత విద్యాభ్యాసంతో బీహార్ నుంచి శాసనసభలో అడుగిడి వ్యవసాయ, రైల్వే, రక్షణ, కార్మిక మంత్రిగా అనేక శాఖలను సమర్ధవంతంగా నిర్వహించారన్నారు. ఉత్తమ పార్లమెంటేరియన్ గా పేరొంది భారత ఉప ప్రధానిగా ఉన్నత పదవులను అధిష్టించి అంటరానితనం సమూలంగా తొలగించేందుకు, ప్రజల్లో చైతన్యం తీసుకు రావల్సిన అవసరముందన్నారు. విద్యార్థులను భాగస్వామ్యులను చేయాలని, జీవిత చరిత్రను పాఠ్య అంశముగా చేర్చాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రిజర్వేషన్లతో విద్యలో రాణించాలని, విద్యతోనే ఏదైనా సాధ్యపడుతుందని ఆనాడే ఆలోచించిన గొప్ప వ్యక్తి అన్నారు. సమతా దివాన్ గా పిలుచుకుంటున్న బాబూ జగ్జీవన్ రామ్ జీవితం బడుగు బలహీన వర్గాలలో స్పూర్తి నింపాలని ఆకాక్షించారు. జిల్లాలో షెడ్యూల్ కులాల పాఠశాలలు, గురుకులాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. నిరుపేద విద్యార్థులు ఈ అవకాశాలను వినియోగించు కోవాలన్నారు. అనంతరం మున్సిపల్ కార్పోరేషన్ లో పనిచేస్తున్న పారిశుద్ధ్య



కార్మికులను శాలువాలతో సన్మానించారు. తదుపరి సహపంక్తి భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు మేడ శ్రీనివాస్, ఆర్డీఓ గోపిరామ్, జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి డాక్టర్ విక్రమ్, ఎస్సి కార్పొరేషన్ ఈడీ మాధవి లత, బి.సి.సంక్షేమ అధికారి రవీందర్, కార్మిక శాఖ అధికారి కుమారస్వామి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కల్నల్ భిక్షపతి, ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు కందుకూరి ప్రభాకర్, తిప్పారపు విజయ్, దూసరి ధనలక్ష్మి, బానోతు ధర్మభిక్షం, ప్రధాన కార్యదర్శి కన్నారపు శివ శంకర్, బొట్ల శేఖర్, గద్దల కిషోర్, గద్ద సాయికుమార్, ఉత్సవ కార్యదర్శి గజ్వేల్లి ప్రతాప్, పాలమాకుల జితేందర్, పత్రి నరసయ్య, వాంకుడోత్ అనిత, బక్క శ్రీను, కోశాధికారి సుద్దాల కుమార్ స్వామి, సహాయ కోశాధికారి, బత్తిని యాదయ్య సమన్వయ కమిటీ డాక్టరు పి సుగుణాకర్ రాజు, డాక్టర్ సిహెచ్ రాజమౌళి, పసుల ఎటేల్, డాక్టర్ కృష్ణ, డాక్టర్ లింగమూర్తి, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, డాక్టర్ వంశీ, డాక్టర్ బాలాజీ, డాక్టర్ కరుణాకర్ రాజు, నీర్మల రాములు, గిరిమల్లె రాజు, బోట్ల నర్సింగరావు, డాక్టర్ ప్రీతి దయాల్, గద్దల నరసింగరావు , గదపాక రామ్ చందర్, మల్లిగారి రాజు, మల్లి గారి మధు, నక్క సురేష్, జోగు ప్రకాష్, రాగల్ల ఉపేందర్, పైసా రాజశేఖర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గిరిమల్ల రాజు, ఉపాధ్యక్షుడు బొట్ల రమేష్, బొల్లపల్లి శ్రీనివాస్, ఇండియన్ కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జనగామ జిల్లా అధ్యక్షుడు పులి శేఖర్, ప్రతినిధులు, నాయకులు, పోలీస్ అధికారులు, టి.ఎస్.ఎస్.కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

















Local News



# కొడకండ్ల అభివృద్ధికి కృషి చేస్తా

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**కొడకండ్ల, మన చౌరాస్తా:** కొడకండ్ల మండల అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోనున్నట్లు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు. శనివారం తహసీల్దార్ కార్యలయంలో నాలుగు లక్షల స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా పనులు పూర్తి చేసిన తహసీల్దార్ ఛాంబర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల కేంద్రంలో పద్మశాలి సోదరుల అభ్యున్నతి కొరకు టెక్స్ టైల్ పార్కును ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఇప్పటికే మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల కోసం ప్రతిపాదనలు పంపించానని చెప్పారు. చెన్నూరు రిజర్వాయర్ ను పట్టు వదలని విక్రమార్కుడిలా పూర్తి చేయించి రైతులకు చిరకాల వాంఛ సాగునీటి కలను సహకారం చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. అనంతరం 42 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కోల చంద్రమోహన్, సీనియర్ అసిస్టెంట్ సుమన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ధారావత్ సురేష్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దేశగాని నాగరాజు, గిరగాని క్రాంతి కుమార్, బానోత్ యాకుబ్ నాయక్, నారెడ్డి వెంకట్ రెడ్డి, బత్తుల వెంకన్న, వలబోజు రమేష్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మురారి శెట్టి అంజయ్య, నాయకులు కీసర సునీల్ రెడ్డి, సోమ నరసయ్య, రవీందర్ పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ ఘన నివాళి

**పాలకుర్తి, మన చౌరాస్తా:** పాలకుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి శనివారం నిర్వహించారు. శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. బాబు భారత దేశ సామాజిక సమానత్వానికి మార్గదర్శిగా నిలిచిన మహనీయులు అని అన్నారు. అసమానతల పోరాటంలో ఆయన పోషించిన పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. నాయకత్వం, దృఢ సంకల్పం, ప్రజల పట్ల నిబద్ధత కలిగిన నాయకుడు అని, ఆయన ప్రజల సంక్షేమాన్ని కాంక్షిస్తూ పనిచేయాలనే సందేశం అందించారన్నారు. ఆయన అనుసరించిన విలువలు, ఆదర్శాలు ఈ తరం యువతకు స్ఫూర్తి కలిగించాలన్నారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.






# బతుకమ్మ కుంటను అభివృద్ధి చేయాలి

**జనగామ, మన చౌరాస్తా :** పట్టణ నడి బొడ్డులో ఉన్న బతుకమ్మ కుంటను అభివృద్ధి చేయాలని వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పిట్టల సురేష్ కోరారు. ఈ మేరకు శనివారం బతుకమ్మ కుంట వద్ద ప్లకార్డులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ కుంటను పట్టించుకునే వారు లేక అధ్వానంగా తయారైందని, మురికి నీటితో దుర్వాసనతో వస్తోందన్నారు. ఆకతాయిలు, అసాంఘిక కార్యకలాపాలతో అడ్డాగా మారిందన్నారు. దీంతో వాకర్స్, పర్యాటకులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి స్పందించి కుంటను అభివృద్ధి చేయాలని కోరారు. కార్యక్రమంలో తుంగ కౌశిక్, వెంపటి అజయ్, దినేష్, ఈశ్వర్, సాయి, అర్జున్, వినయ్, అభినవ్, శ్రీకాంత్, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.



## బాబుకు.. చిన్నారుల నివాళి

**జనగామ టౌన్, మన చౌరాస్తా :** భారత మాజీ ఉప ప్రధాని, దళితుల ఆశాజ్యోతి, సమతావాది డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జన్మదిన వేడుకలను పట్టణంలోని పలువురు చిన్నారులు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి చిట్టి చేతులతో ఘనంగా నివాళులర్పించారు. జనగామ పట్టణంలోని సంజయ్ నగర్ కు చెందిన కాసాని శ్రీనిపున్, శ్రీకేతన్, గౌతమ్ ఆదిత్య, సిద్ధార్థ్ కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాధారణంగా తమ పిల్లల జన్మదిన వేడుకలే కాకుండా దేశం కోసం, స్వాతంత్రం కోసం దళిత జాతికి ఆశాకిరణాలైనటువంటి మహనీయుల జన్మదిన వేడుకలు చేసుకొని భవిష్యత్ తరాలకు తెలియజేయాలనే వారి తల్లిదండ్రులు చిన్నారులతో ఈ వేడుకలు నిర్వహించినట్టు తెలిపారు.



## జగ్జీవన్ సేవలు మరువలేం..

జనగామ, మన చౌరాస్తా : బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి వేడుకలు జనగామ ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జనగామ శాసన సభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి పట్టణంలోని అతిథి గృహం వద్ద ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోని ప్రజలందరూ కూడా జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. అలాగే ఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు, జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్ ఖాజా షరీఫ్ సైతం జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళులర్పించారు.



## కాసం అంజయ్య కన్నుమూత



**జనగామ, మన చౌరాస్తా :** లయన్స్ క్లబ్ జనగామ చార్టర్ కార్యదర్శి, పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కాసం అంజయ్య (82) ఆదివారం హైదరాబాద్ ఆసుపత్రిలో మృతి చెందారు. అంజయ్య కొన్ని రోజులుగా ఆరోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృత చెందినట్టు లయన్స్ క్లబ్ పూర్వ గవర్నర్ కన్న పరశురాములు పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం జనగామ గీతా నగర్‌లో అంజయ్య అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.



## నిషాకళ్లతో

# కృతిశెట్టి

తెలుగు సినీప్రియులకు ఇష్టమైన హీరోయిన్లలో కృతి శెట్టి ఒకరు. మొదటి సినిమాతోనే ఊహించని ఫాలోయింగ్ సొంతం చేసుకున్న ఈ అమ్మడు.. ఆ తర్వాత ఒకటి రెండు చిత్రాలతో హిట్స్ అందుకుంది. కానీ ఇప్పుడు అవకాశాల కోసం వెయిట్ చేస్తుంది. కొన్నాళ్లుగా ఈ ముద్దుగుమ్మకు తెలుగులో సరైన అవకాశమే రావట్లేదు. ఉప్పెన సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది కృతి శెట్టి. తొలి చిత్రంతోనే భారీ విజయాన్ని అందుకున్న ఈ అమ్మడు.. టాలీవుడ్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్ అవుతుందని అనుకున్నారు. కానీ ఆ తర్వాత ఈ అమ్మడు నటించిన చిత్రాలు బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్స్ అయ్యాయి. దీంతో కృతి శెట్టికి తెలుగులో ఆఫర్స్ తగ్గిపోయాయి. బంగార్రాజు, శ్యామ్ సింగరాయ్ చిత్రాల తర్వాత కృతికి తెలుగులో ది బెస్ట్ అనిపించే సినిమా ఏదీ రాలేదు. ప్రస్తుతం తమిళం, మలయాళంలో సినిమాలు చేస్తూ బిజీగా ఉంటుంది. కొన్నాళ్లుగా తెలుగులో ఆఫర్స్ కోసం ఎదురుచూస్తున్న కృతి.. ఇప్పుడు సోషల్ మీడియాలో గ్లామర్ ఫోజులతో మత్తెక్కిస్తోంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన లేటేస్ట్ స్టన్నింగ్ ఫోటోస్ వైరలవుతున్నాయి. ఆమె మృదువైన, అందమైన లుక్స్ నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి. చాక్లెట్ బ్రౌన్ ఆఫ్ షోల్డర్ డిజైన్ డ్రెస్ లో మరింత ఆందంగా ఆకర్షణీయంగా కనిపిస్తుంది కృతి శెట్టి. యాంటిథెసిస్ ఇన్ డ్రెస్‌ను డిజైన్ చేసింది. ప్రణిత అభి స్టైలింగ్ నిర్వహించింది. సింపుల్ అండ్ ఎలిగెంట్ లుక్‌లో మాయ చేస్తోంది కృతి. కృతి శెట్టి చివరగా ARM మూవీలో కనిపించింది. ప్రస్తుతం ఆమె లవ్ ఇన్సూరెన్స్ కంపెనీలో నటిస్తుంది. భారతీయ తమిళ సైన్స్ ఫిక్షన్ రొమాంటిక్ కామెడీగా వస్తున్న ఈ చిత్రానికి విఘ్నేష్ శివన్ దర్శకత్వం వహిస్తుండగా.. లవ్ టుడే హీరో ప్రదీప్ రంగనాథన్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని రౌడీ పిక్చర్స్, సెవెన్ స్క్రీన్ స్టూడియో నిర్మిస్తున్నా. ఈ చిత్రంలో ప్రదీప్ రంగనాథన్‌తోపాటు ఎస్.జె. సూర్య కీలకపాత్రలో నటించారు. యోగి బాబు, గౌరీ జి. కిషన్, మిస్కిన్, సీమాన్, ఆనందరాజ్, సునీల్ రెడ్డి సహాయక పాత్రలు పోషించారు.